తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదే

● నకిరేకల్ జడ్జి ఎస్‌కే ఆరిఫ్

వృద్ధులకు పండు పంపిణీ చేస్తున్న జడ్జి ఎస్‌కే ఆరిఫ్

నకిరేకల్, ఆగస్టు 21 : వయోవృద్ధులైన తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత వారి పిల్లలదేనని నకిరేకల్ జడ్జి ఎస్‌కే ఆరిఫ్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ నకిరేకల్, మండల న్యాయ సహాయ కమిటీ సంయుక్తంగా బుధవారం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బి. ప్రకాశ్‌రావు, చరిత్ర పరిశోధకుడు డి. సూర్యకుమార్, బార్ అసోసియేషన్ సెక్రటరీ సైదులు, రామ్మోహన్‌రావు, యాదగిరిరెడ్డి, లింగారెడ్డి, బ్రహ్మదేవర రమేశ్ పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీటీమ్ విశేష కృషి

● ఎస్పీ శరత్‌చంద్రపవార్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ శరత్‌చంద్రపవార్

నీలగిరి, ఆగస్టు 21 : మహిళల రక్షణకు షీ టీమ్ బృందాలు విశేష కృషి చేస్తున్నాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. బుధవారం షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళ రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టర్‌ను ఆయన తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలను ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు పనిచేసే, వారు ఉండే చోట్ల నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. మహిళలు, యువతులకు సమస్య ఎదురైతే షీ టీమ్ నంబర్ 8712670235, లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గత నెలలో 14 కేసులు నమోదు చేసినట్లు, 43 అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు, 18 కేసుల్లో కౌన్సెలింగ్, 291 స్పాట్స్ విజిటింగ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ఎస్ఐ సరోజా, ఏఎస్ఐ ఉపేందర్ పాల్గొన్నారు.

రేపటిలోగా జ్వర సర్వే పూర్తి చేయాలి : డీఎంహెచ్‌ఓ

ప్రజలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

గుర్రంపోడ్/కొండమల్లేపల్లి, ఆగస్టు 21: ఆరోగ్య సిబ్బంది జ్వర సర్వేను రేపటిలోగా పూర్తి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి పి. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం కొండమల్లేపల్లి, గుర్రంపోడు మండల కేంద్రాల్లోని పీహెచ్‌సీలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆరోగ్యసిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో జ్వర బాధితులను గుర్తించి తక్షణమే వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామంలో కొన్ని ఇండ్లను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఆయన వెంట దేవరకొండ డివిజన్ వైద్యాధికారి కేస రవి, మండల వైద్యాధికారులు డాక్టర్ భవానీ చక్రవర్తి, ఉషారాణి, సీహెచ్‌ఓ సుగుణ, వైద్యురాలు అనూష ఉన్నారు.

భూ సర్వేను త్వరగా పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 21: రెవెన్యూ, భూ సమస్యలపై సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుమలగిరి(సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో భాగంగా 15 రోజులుగా మండలంలో ఐదు బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయి. బుధవారం మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామ శివారులో సర్వే నం.70లో జరుగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్వే ఏడీ శ్రీనివాస్, మునినాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ శేఖర్‌రెడ్డి

శాలిగౌరారం, ఆగస్టు 21 : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళాశక్తి కార్యాలయంలో మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి, మోహన్‌రెడ్డి, సంపత్, ఏపీఎం జానకి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం

కేతేపల్లి, ఆగస్టు 21: పీఆర్‌టీయూ మండల కమిటీని బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా రమేశ్, అసోసియేట్ అధ్యక్షుడిగా రాచకొండ శ్రీధర్, ఉపాధ్యక్షులుగా వి.సునీత, కోటేశ్వర్‌రావు, గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శులుగా రమేశ్, కె.లోకేశ్, కె.శోభ ఎన్నికయ్యారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాలయంలో చోరీ

త్రిపురారం, ఆగస్టు 21: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నర్లకంటిగూడెం గ్రామంలో ఉన్న కోదండ రామస్వామి ఆలయ తాళాన్ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. దేవతామూర్తుల మీద ఉన్న తులం బంగారం, మూడున్నర తులాల వెండి, హుండీలో ఉన్న నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆలయ కమిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777630 | మిర్యాలగూడ : 9182777059

హామీల అమలు చేతగాక పోతే.. సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

● గన్‌పార్క్ వద్ద ముక్కు నేలకు రాసి రైతులను క్షమాపణ అడుగాలి
● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఆగస్టు 21 : ఆరు గ్యారంటీల అమలు చేతగాకపోతే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని, హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద ముక్కు నేలకు రాసి రాష్ట్ర ప్రజలను, రైతులను క్షమాపణ కోరాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా సిద్దిపేటకు పోయి హరీశ్‌రావు క్యాంపు ఆఫీసులపై దాడులు చేయడం, కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం, గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులను బెదిరించడం వంటి సిగ్గుమాలిన పనులు చేస్తున్నారని విమర్శించారు. చేతనైతే.. పౌరుషం ఉంటే ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునే పనిలో ఉండాలని సూచించారు. రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించేందుకు రైతులతో కలిసి గురువారం నకిరేకల్ నియోజకవర్గకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతులతో కలిసి ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని, అడ్డగోలు ఆంక్షలతో రుణమాఫీ కాక అయోయంలో ఉన్న రైతులకు బాసటగా నిలిచేందుకు ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా లక్షలాది మంది రైతులు ప్రతి రోజూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ ప్రయోజనం పొందక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేస్తున్నరని తెలిపారు. రూ.2 లక్షల వరకూ అందరికీ రుణమాఫీ అయ్యిందని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతుంటే ఇంకా పూర్తి కాలేదని ఆ పార్టీ మంత్రులే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని, ఆ తర్వాత రూ.31 వేల కోట్లకే మంత్రి వర్గ సమావేశం అనుమతి ఇచ్చిందని ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు పెట్టి కేవలం రూ.18 వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ కోసం మూడు విడుతలుగా నాయకులు సంబురాలు చేసుకున్నారని.. కానీ రైతులు కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కేసీఆర్ పాలనలో 10 సంవత్సరాల కాలంలో 24 గంటల కరెంటు, రైతుబంధుతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రేవంత్‌రెడ్డి రెచ్చిపోయి మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీకి హీరో వచ్చాడని ఆ పార్టీ నాయకులు అనుకున్నారని, ముఖ్యమంత్రి అయ్యాక ఆయన మాటలు చూస్తే ఆయన హీరో కాదు విలన్ అని ఆపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులే చెబుతున్నారని పేర్కొన్నరు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని, నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అర్హులందరికీ రుణమాఫీ అయ్యేంత వరకూ రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లె విజయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ యాదగిరి, పార్టీ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, బోయిళ్ల కిశోర్, నాయకులు పెండెం సదానందం, దైద పరమేశ్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ కోసం నేడు బీఆర్ఎస్ ధర్నా

● మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

హాలియా, ఆగస్టు 21 : ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 10 గంటలకు హాలియా తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాము అధికారంలోనికి వస్తే డిశంబర్ 9న రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 9 నెలలైనా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ అందలేదని పేర్కొన్నారు. రైతులను వంచిన కాంగ్రెస్ ప్రభుత్వంపై వారు తిరగబడే రోజు త్వరలోనే వస్తుందన్నారు. రైతు ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు రుణమాఫీ కాని రైతులందరూ హాజరు కావాలని కోరారు.

ధర్నాకు వేలాదిగా తరలిరావాలి

● మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఆగస్టు 21: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రుణమాఫీ కాని రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రుణమాఫీ పొందని రైతులు అనేక మంది ఉన్నారని, వారందరికీ రుణమాఫీ అయ్యేంత వరకు పోరాడతామన్నారు.

సంక్షిప్తంగా..

మురుగు కాల్వలను శుభ్రం చేయాలి

మిర్యాలగూడ : పట్టణంలోని ప్రధాన మురుగు కాల్వల్లో పూడికను తొలగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అధికారులను కోరారు. బుధవారం స్థానిక సీతారాంపురంలో మురుగు కాల్వలను ఆయన పరిశీలించారు. కాల్వల్లో పూడికతీత పనులకు 50 రోజుల కిందటే కౌన్సిల్ తీర్మానం చేసినప్పటికీ టెండర్లు పిలువక పోవడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు. ఆయన వెంట నాయకులు బావండ్ల పాండు, రవినాయక్, వీరాచారి, విష్ణు, సైదులు, రఫీ, బాబా ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

అడవిదేవులపల్లి : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కరుణాకర్‌రావు సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న జ్వర సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండల పరిషత్‌లో పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు.

మార్కెట్‌లో రోడ్డు మార్కింగ్

నీలగిరి : నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ కూరగాయల మార్కెట్‌లో దుకాణదారులు రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తుండడంతో వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బుధవారం వాటిని తొలగింపజేశారు. మార్కెట్‌లో రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ ఏర్పాటు చేశారు. వ్యాపారులు గీత దాటి రోడ్డును ఆక్రమించుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెద్దఅడిశర్లపల్లి : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని రాంపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం ఉట్లపల్లికి చెందిన ఉరడి మల్లయ్య (35) బత్తాయి చెట్ల కొమ్మలు కత్తిరిస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాంపురంలోని రైతు తోటలో బత్తాయి చెట్ల కొమ్మలు కత్తిరిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. అతడిని దేవరకొండ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అతడి భార్య ప్రస్తుతం నిండు గర్భిణి.

పీఆర్‌టీయూ మర్రిగూడ మండల అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి

మర్రిగూడ : పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా పాల్వాయి వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో జరిగిన సంఘం సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా మాస బాలరాజు, గౌరవ అధ్యక్షుడిగా ఎస్.నాగయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా డి.అల్వాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా ఎం.సతీశ్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా బి.సుమిత్రాదేవి, కార్యదర్శిగా ఎస్.సక్కుబాయి ఎన్నికయ్యారు.

మోడల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

గుర్రంపోడ్ : మోడల్ స్కూల్ అధ్యాపకుల బదిలీ, ఇతర సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో సంఘం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, మండల కార్యదర్శి నాంపల్లి శ్రవణ్ కుమార్, రాష్ట్ర నాయకులు బోయపల్లి రమేశ్, అద్దంకి సునీల్, జిల్లా నాయకులు ఎండీ గౌస్‌మొయి నొద్దీన్, భద్రారెడ్డి, మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీతారామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్‌ను పిల్లర్లతో నిర్మించాలని వినతి

చిట్యాల : ఫ్లైఓవర్‌ను మట్టికట్టతో కాకుండా పిల్లర్లతో నిర్మించాలని కోరుతూ పలువురు వ్యాపారస్తులు బుధవారం మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. మట్టికట్టతో నిర్మిస్తే చిరువ్యాపారులకు ఇబ్బందులు ఎదురౌతాయని, మురుగు కాల్వను షాపుల ముందు కాకుండా ఫ్లైఓవర్ వెంట నిర్మించాలని, అండర్ పాస్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

శాలిగౌరారం : మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బుధవారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం మోహన్‌రెడ్డి, ఏపీఎం జానకి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం

నిడమనూరు, ఆగస్టు 21 : రుణమాఫీ అమలులో భాగంగా వెనిగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతుల నుంచి అక్రమంగా వడ్డీ వసూలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో భాగంగా 8 నెలల వడ్డీకి గాను 9 నెలల వడ్డీ వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారావు

నాంపల్లి, ఆగస్టు 21 : అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణ మాఫీ అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం చండూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో రైతులు అధికంగా పాల్గొనాలని కోరారు.

నేడు దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 21 : అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొననున్నారు. పార్టీ శ్రేణులు, రుణమాఫీ కాని రైతులు పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు.

నేడు అఖిలపక్ష సమావేశం

చిట్యాల, ఆగస్టు 21 : పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణం నేపథ్యంలో గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అర్రూరి శ్రీను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్లో నిర్వహిస్తున్న సమావేశానికి అన్ని పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, ప్రజా సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు.

శాలిగౌరారం తాసీల్దార్‌గా యాదగిరి

శాలిగౌరారం, ఆగస్టు 21 : శాలిగౌరారం తాసీల్దార్‌గా పందిరి యాదగిరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన అన్వర్ హుస్సేన్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో తిరుమలగిరి సాగర్ తాసీల్దార్ పందిరి యాదగిరి వచ్చారు.

'గృహజ్యోతి అమలుకాని వారు దరఖాస్తు చేసుకోవాలి'

నీలగిరి, ఆగస్టు 21 : నల్లగొండ పట్టణంలో గృహజ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఉచిత విద్యుత్ అందని వారు మరోసారి మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనపర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. కరెంటు బిల్లు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో దరకాస్తు చేసుకోవాలని కోరారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

చిట్యాల, ఆగస్టు 21 : చిట్యాల జడ్పీహెచ్ఎస్‌లోని 6వ తరగతి విద్యార్థులకు బుధవారం యూత్ ఫర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో చిలకరాజు శ్రీనివాసు సహకారంతో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నార్కట్‌పల్లి,ఆగస్టు 21 : మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన పబ్బు లింగస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (నెమ్మాని జడ్పీహెచ్ఎస్ 1998-99 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు) బుధవారం గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.61వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రవిశంకర్, చింత సుధాకర్, రామచంద్రం, నగేశ్, లింగాచారి, ప్రవీణ్, రవి, మదనాచారి, కవిత పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : అదనపు గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, ఆగస్టు 21 : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు వారికి పదోన్నతులు, బదిలీలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమా నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజారమేశ్, నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, నారాయణ, వెంపటి శ్రీనివాస్, నెర్మటి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

గుర్రంపోడు : మండలంలోని నల్లగొండ-దేవరకొండ ప్రధాన రహదారి క్రాస్ రోడ్డు నుంచి వెల్మగూడెం గ్రామం వరకు రూ.16 కోట్